# సీఎం సభకు వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు



సీఎం సభకు కులకచర్ల నుంచి వెళుతున్న బీఆర్ఎస్ నాయకులు

కులకచర్ల నవంబర్ 22 : పరిగిలో బుధవారం జరిగిన సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభకు కులకచర్ల, చౌడాపూర్ మండలాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో వెళ్లారు. పార్టీ కులకచర్ల మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి, పార్టీ చౌడాపూర్ మండల్ల అధ్యక్షుడు సత్తినేని సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వెళ్లారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు పీరంపల్లి రాజు, ఏఎంసీ చైర్మన్ హరికృష్ణ పాల్గొన్నారు.

**దోమ:** దోమ మండల కేంద్రంతో పాటు మండలంలోని 36 గ్రామ పంచాయితీల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు వెళ్లారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ లక్ష్మయ్య ముదిరాజ్, కోఆప్షన్ సభ్యుడు ఖాజాపాషా తదితరులు సభకు వెళ్లిన వారిలో ఉన్నారు.



దోమ: పరిగి ప్రజా ఆశీర్వాద సభకు వెళుతున్న నాయకులు



ఉమ్మడి గండీడ్ మండలం నుంచి వెళుతున్న నాయకులు

**మహ్మదాబాద్:** ఉమ్మడి మండలం నుంచి ఎంపీపీ మాధవి, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మినారాయణ, పార్టీ ఉమ్మడి మండలాల అధ్యక్షులు పెంట్యానాయక్, బిక్షపతి, మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు గోపాల్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటేశ్ ఆధ్వర్యంలో సీఎం సభకు భారీగా వెళ్లారు. సర్పంచులు వెంకట్‌రాంరెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి, అంజిలయ్య, రాఘవేందర్, బాలాజి, నీలేష్, శ్రీనివాస్, వెంకటయ్య, పార్టీ నాయకులు గోపాల్‌రెడ్డి, ఆశోక్ గౌడ్, రాజేశ్వర్, రాంరెడ్డి, అశోక్‌రెడ్డి, బాలవర్ధన్‌రెడ్డి, సూర్యానాయక్, రవీందర్‌రెడ్డి, రాజు, తిర్మల్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, రమేశ్‌రెడ్డి సీఎం సభకు వెళ్లిన వారిలో ఉన్నారు.



ఊరేగింపుగా వెళుతున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



కొడంగల్ నియోజవకర్గంలోని కోస్గి పట్టణంలో బుధవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు వివిధ గ్రామాల నుంచి మహిళలు, యువకులు, గులాబీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఆటోలు, టాటా సుమోలు, ట్రాక్టర్లు, బైకులపై గులాబీ జెండాలు చేతపట్టుకుని తరలి వెళ్లారు. గులాబీరంగు టీ షర్లు ధరించిన యువకులు సభా ప్రాంగణం ముందు నినాదాలతో హోరెత్తించారు.

## సొంత గూటికి గులాబీ కార్యకర్తలు



బొంరాస్‌పేట, నవంబర్ 22 : కొన్ని రోజుల కిందట కాంగ్రెస్‌లో చేరిన బొంరాస్‌పేట మండలం సూర్యానాయక్‌తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు బుధవారం తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. తండాకు చెందిన అనార్‌నాయక్, ప్రేమ్‌నాయక్, వెంకట్, బాలునాయక్, శంకర్‌నాయక్ తదితరులు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి పార్టీ నాయకులు దేశ్యానాయక్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు హీర్యా నాయక్ పాల్గొన్నారు.

## ఆడపిల్ల పెండ్లికి సరుకుల సాయం



కులకచర్ల, నవంబర్ 22 : మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో పాత్లావత్ హరిశ్చందర్, జెమినీబాయి కుమార్తె సునీత వివాహానికి క్వింటాల్ బియ్యం, 15 లీటర్ల మంచినూనె, ఐదుకిలోల కందిపప్పును సర్పంచ్ శివిబాయి, మాజీ ఎంపీటీసీ బాలునాయక్ అందించారు.ఈ కార్యక్రమంలో ఈశ్వర్, నరేశ్, నర్సింగ్, అంబర్‌సింగ్, ఉమ్లా, శంకర్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

కులకచర్ల, నవంబర్ 22 : ఈ నెల 30న నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా చూడాలని, ఎన్నికల నిర్వహణకు ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు సుధాకర్ జైలాక్సే అన్నారు. బుధవారం చౌడాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ లింగయ్యతో మండ లంలో ఎన్నికల నిర్వహణ, ఏర్పాట్ల గురించి చర్చించారు. మండ లంలో ఎన్నికల ఏర్పాట్లు, తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తల గురించి అడిగి తెలుసు కున్నారు. ఎన్నికల ఏర్పాట్లు సక్రమంగా జరుగాలని, పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని తహసీల్దార్‌కు సూచించారు. ఈ సందర్భంగా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెర్ప్-డీఆర్డీఏ అడిషనల్ పీడీ నర్సింహులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Chander Naik @ Chandar Manik Rathod S/o Manik Punya Rathod, age 50 years, Occ: Business, R/o Chettupalli Thanda, Chilmul Mailaram Vil., Bomraspet Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower** Smt. Saali Bai W/o Sreenu Naik Chowhan D/o Manik Punya Rathod, age 48 years, Occ: Housewife, R/o Chettupalli thanda, Chilmul Mailaram Vil, Bomraspet Mandal, Mahabubnagar Dist. **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***

Open residential plot No.34, admeasuring 200 sq.Yrds., out of Sy.No.1182/a, situated at Sun City Colony, Kodangal Village Shivara, Kodangal Mandal, Vikarabad Dist., which is bounded as under: **East:** Plot No.37 **West:** 33 Ft. wide Road, **North:** Plot No.33, **South:** Plot No.35

**MALLIKARJUN** B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

**Format C-1**

**Declaration about criminal cases**

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of the Candidate : **K. Mahesh Reddy**
S/o. K. Harishwar Reddy,
R/o.H.No. 10-12, Baharpet, Pargi
(V&M), Vikarabad Dist., Pin:501501
Cell: 9441113333, 9441119999

Name of Political Party : **Bharat Rashtra Samithi (BRS)**

Name of Election : **Legislative Assembly Election (MLA)**

*Name of Constituency : **Pargi (54)**

**I, K. Mahesh Reddy,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Pending Criminal Cases | | | Details about cases of conviction of Criminal Offences | |
|---|---|---|---|---|---|
| | Name of the Court | Case No. and Status of case | Section (s) of Acts concerned and brief description of offence (s) | Name of Court & date (s) of Order (s) | Description of offence (s) & Punishment imposed |
| 1. | NIL | NIL | NIL | NIL | NIL |

**Sd/- K. Mahesh Reddy, 54, Pargi Candidate**